కర్నూలు । నంద్యాల
వార్త
22 డిసెంబర్ , 2024 ఆదివారం పేజీలు 4

## ఘనంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**వెలుగోడు, డిసెంబర్21, ప్రభాతవార్త**
అంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి, వైకాపా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వెలుగోడు వైకాపా పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీశైల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అదేశాల మేరకు వైకాపా శ్రీశైల నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా అయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి శుభాకంక్షాలు తెలిపారు. అనంతరం స్థానిక క్రాంతి దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలను నేరుగా అందించిన ఘనత ఒక్క వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దక్కిందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అమలులో తెదేపాప్రభుత్వానికి వ్యతిరేకత మొదలైందన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో కలిసి ప్రజలకు సంక్షేమం కోసం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్, నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, వంగాల నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీ చాంద్ బాషా,రాష్ట్ర బీసీ నాయకులు బోగోలు శివశంకర్‌నాయుడు, తెలుగు నాగరాజు, అరీఫ్, వలి, నందిరెడ్డి రామిరెడ్డి, రఘుస్వామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను పరిశీలించిన.. కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**
త్రైమాసిక తనిఖీ లో భాగంగా ఈవిఎంలు భద్రపరచిన వేర్ హౌస్ ను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పరిశీలించారు. శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవిఎం వేర్ హౌస్ లో ఈవీఎం లను భద్రపరచిన తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈవీయం వేర్ హౌస్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. గోడౌన్స్ లోని ఇంటర్నల్ పార్టిషన్లకు ప్రస్తుతం ఉన్న తాళాల కంటే పెద్ద తాళాలు వేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సంబంధిత రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. కలెక్టర్ వెంట డిఆర్వో సి.వెంకటనారాయణమ్మ,, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మురళి, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ ఎల్.వి.ప్రసాద్,బిజెపి స్టేట్ ఎలక్షన్ సెల్ ప్రతినిధి సాయి ప్రదీప్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె.పుల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి షేక్ ఇజాజ్ అహ్మద్, బీఎస్పీ ప్రతినిధి అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రభుత్వ సేవలు గ్రామీణ ప్రజల చెంతకు చేరవేయాలన్న లక్ష్యంతో కోట్లు వెచ్చించి భవనాలు నిర్మించి, వేతనాలకు లక్షలు ఖర్చు చేస్తున్నా ప్రజలకు సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం వీడడంలేదని సిబ్బంది పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సచివాలయానికి II మంది సిబ్బందిని కేటాయించి పాలన వేగవంతం చేయాలన్న ప్రభుత్వ సంకల్పం నీరుగారుతోంది. మండలంలోని ఆయా కేంద్రాల్లో పరుగులు పెట్టించాల్సిందిపోయి సచివాలయాల పనితీరును పర్యవేక్షించాల్సిన అధికారులు చోద్యం చూస్తుండడంతో కొందరు సచివాలయ సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా పాలన సాగుతోంది. పింఛన్ల పంపిణీ సమయంలో మినహా సచివాలయ సిబ్బంది పూర్తిస్థాయిలో సేవలు అందించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.**

# పడకేసిన.. పాలన..!

- గురకేస్తున్న పర్యవేక్షణ
- సిబ్బంది పై పట్టు కోల్పోతున్న అధికారులు
- లక్షలు వెచ్చిస్తున్న నెరవేరని లక్ష్యం




**ఆలూరు రూరల్, డిసెంబర్21, ప్రభాతవార్త:**
ప్రతి సచివాలయ సిబ్బందికి వేతనాల రూపంలో ప్రతినెల దాదాపుగా రూ.4లక్షల చొప్పున ప్రభుత్వం వెచ్చిస్తుంది. వీరికి అవసరమైన భవనాలు, వసతుల కల్పనకు కోట్లల్లో వెచ్చించి ఇంత చేస్తున్నా ప్రజా సమస్యల పరిష్కారం మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి తయారైందన్న వాదనలు వినిపిస్తున్నాయి. సచివాలయాల్లో తమ సమస్యల పరిష్కారం కాకపోవడంతో గ్రామీణ ప్రజలు మండల కేంద్రానికి, మండల కేంద్రాల్లోని ప్రజలు జిల్లా కేంద్రాలకు దారిపడుతున్నారు. సచివాలయాల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాల్సిన ఇన్‌చార్జ్ ఎంపిడివో, పంచాయతీ సెక్రటరీలు ఇద్దరు దూర ప్రాంతాల నుంచి విధులకు హాజరవుతుండడంతో సచివాలయాల సిబ్బంది ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెలుతున్నారో ఎలాంటి విధులు నిర్వహిస్తున్నారోనని అర్థకావడంలేదని ప్రజలు అంటున్నారు. వీరి పనితీరును పర్యవేక్షించాల్సిన అధికారులు మండల కేంద్రానికి రావడమే గగనంగా మారిందని ఈ పరిస్థితుల్లో ప్రజలు పనుల కోసం సచివాలయాలనికి వెళ్తే సంబంధిత అధికారి సచివాలయంలో లేకపోవడంతో మరో అధికారి ఆ అధికారి ఫీల్డ్‌కు వెళ్లారన్న సమాధానం చెబుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే ఈ విషయం పై ఇన్‌చార్జ్ ఎంపిడివోను ప్రభాతవార్త వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఫోన్ అందుబాటులోకి రాలేదు.

## ఫ్రాక్చర్ ఫిక్సేషన్ కోసం.. చికిత్స

**: యశోద హాస్పిటల్, డాక్టర్ విశ్వేశ్వర్ పల్మనాలాజి గోల్డ్ మెడల్**

**కర్నూల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త :**
ఈరోజు డాక్టర్ విశ్వేశ్వరన్, ఎండి డిఎం (పల్మనరీ మరియు క్రిటికల్ కేర్ గోల్డ్ మెడలిస్ట్), సీనియర్ కన్సల్టెంట్‌ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ అండ్ స్లీప్ మెడిసిన్, యశోద హాస్పిటల్స్, సోమాజిగూడలో రోడ్డు ప్రమాదం తీవ్ర గాయలతో, 21 ఏళ్ల పురుషుడు మరియు సివిల్ ఇంజనీర్ అయిన రోగి శ్రీ నరసింహ, 21 ఏళ్ల పురుషుడు మరియు సివిల్ ఇంజనీర్‌లో చేరారు. బహుళ ప్రధాన అవయవ తీవ్ర గాయాలతో ప్రమాదం. రోగి వెలుపల ఆసుపత్రిలో చికిత్స పొందాడు మరియు రోగి పరిస్థితి క్షీణించడంతో, రోగిని తదుపరి నిర్వహణ కోసం సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్‌కు తరలించారు. వచ్చిన తర్వాత, రోగికి కాలేయం, పిత్తాశయం, ప్లీహము, మూత్రపిండాలు, పక్కటెముకల పగుళ్లతో ఛాతీ గోడ, ఊపిరితిత్తుల గాయం మరియు ఎడమ దిగువ అవయవ ఎముక పగుళ్లతో పొత్తికడుపులో గాయం ఉంది. కార్డియాక్ అరెస్ట్ తర్వాత రోగి పునరుజ్జీవింపబడ్డాడు మరియు బహుళ క్రమశిక్షణా బృందంతో ఐసీయూ నిర్వహించబడ్డాడు. రోగికి ఇన్ఫెక్షన్లు, చీము కారడం, ఫ్రాక్చర్ ఫిక్సేషన్ కోసం విస్తృతంగా చికిత్స అందించారు మరియు చివరకు ఇంటి వాకింగ్‌కు డిశ్చార్జ్ చేయబడ్డారు.




## పట్టణంలో మాజీ సీఎం జన్మధిన వేడుకులు



**ఎమ్మిగనూరుక్రైం.డిసెంబర్ 21 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ నందు శనివారం ఘనంగా మాజీ సిఎం జగన్మోన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోన్నారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలామాల వేసి నివాళి అర్పించారు. ఈకార్య క్రమాలను వైసీపి నాయకులు బుట్టా నీలకంత, సినియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి ముందుగా కేక్ కట్ చేసి బుట్టా పౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరంలో రక్తదాతలతో కలసి ప్రారంభించారు. అదేవిధంగా ప్రభుత్వ వైద్యాశాల నందు రోగులకు పాలు,బ్రేడ్లు పంపిణి చేశారు. అలగే బుట్టా పౌండేషన్ తరపున ప్రభుత్వ వైద్యశాలకు 200 కుర్చీలు మరియు బెడ్‌షీట్లు పంపిణీ చేస్తూ రోబోయే రోజులలో మరిని వైద్యశాలకు బుట్టా పౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రామలను చేస్తమని బుట్టా నీలకంత తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వీరశైవలింగాయుత అధ్యక్షులు వై రుద్రగౌడ్,తదితర వైసీపి నాయకులు పాల్గోన్నారు.

# ముంచుకొస్తున్న.. ముప్పు..!

- కుందూ వెంట అక్రమ తవ్వకాలు
- నాడు కాంగ్రెస్ వైసిపి నాయకులు నేడు తమ్ముళ్ల వంతు
- అక్రమార్కుల నిర్వహణతో కుందువల్ల పొంచి ఉన్న ప్రమాదం

*నంద్యాల పట్టణానికి అతి చేరువలో ప్రవహించే కుందూ నది.. అక్రమార్కుల తవ్వకాల వల్ల నంద్యాల పట్టణంలోకి కుందూ దూసుకుని వచ్చే ప్రమాదం ఉందని.. వర్షాకాలంలో పట్టణానికి పెద్ద ప్రమాదమే.. సంభవిస్తుందని పరిశీలకులు చెబుతున్నారు.*
**వివరాల్లోకి వెళితే..**



**నంద్యాల, డిశంబరు 21, ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణానికి సమీపంలో కుందునది ప్రవహిస్తుంది. దీని వెంట ఉన్న మొరుసు అక్రమార్కులకు వరంగా మారింది. నిత్యం ట్రాక్టర్లతో మొరుసు జెసిబిల సహాయంతో తరలిస్తున్నారు. నాడు కాంగ్రెస్ వైసీపీ నాయకులు కుందూ మొరుసు ఏదేచ్ఛగా తరలించి సొమ్ము చేసుకోగా.. నేడు తెలుగు తమ్ముళ్ల వంతు రావడంతో తమ వాటా అంటూ ఏది హెచ్చుగా కుందూ మొరుసు తరలిస్తున్నారు. ఉదయం రాత్రి అనే తేడా లేకుండా తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. పీవీ నగర్ వెనుక వైపు నుండి గత నాలుగు రోజులుగా అక్రమంగా మొరుసును తరలిస్తున్నారు. అసలు వీరికి ఎవరు అనుమతి ఇచ్చారో తెలియదు. అసలు అనుమతి ఉందో లేదో కూడా అర్థం కావడం లేదు. అనునిత్యం 15 నుండి 20 ట్రాక్టర్ల మొరుసు తవ్వుకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ మొరుసు సుమారు 2000 నుండి 2500 వరకు ధర నిర్ణయించి దానిని కావలసిన వారికి అందిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ వైసిపి నాయకులు తరలించడం





కుంద నానాటికి నంద్యాలకు అతి సమీపంలోకి వచ్చి చేరుతుంది. తెలుగు తమ్ముళ్లు చేస్తున్న పనికి అది కాస్త పట్టణంలోకి ప్రవహిస్తుందని పివి నగర్ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ మొరుసు తవ్వకాల వల్ల కుందువెంట రైతులు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటర్లు చోరీలకు గురి అవుతున్నాయి అని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా కుందు మొరుసు వల్ల నంద్యాల అన్ని పార్టీల నేతలను కోటీశ్వరులను చేస్తుంది.

• వివరాలు 2లో

# రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేయండి

**: నిర్ణీత కాలవ్యవధిలో అర్జీలను పరిష్కరించండి**
**: రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, డిశంబరు 21, ప్రభాతవార్తప్రతినిధి** రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు రసీదును సంబంధిత అర్జీదారులకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ నుండి జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తో కలిసి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో జరిగిన రెవెన్యూ సదస్సుల ప్రగతిని సమీక్షిస్తూ రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు రసీదును సంబంధిత అర్జీదారులకు ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించదగ్గ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి సంబంధిత నివేదికలను పంపాలన్నారు. ఇప్పటివరకు వచ్చిన అర్జీలలో పరిష్కరించిన వాటిలో ఉత్తమైన పరిష్కారాలుగా గుర్తించిన వాటి వివరాలను పంపాలని ఆర్డిఓలను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన ప్రతి ఒక్క అర్జీని నిర్ణీత వ్యవధిలోపల తప్పనిసరిగా పరిష్కరించాలని తెలిపారు. ఇప్పటివరకు



పరిష్కార నివేదికలో ఇవ్వని మండలాలు సంబంధిత పరిష్కార వివరాల నివేదికలు త్వరితగతిన ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సమస్యకు నాణ్యతతో కూడిన పరిష్కార మార్గాన్ని సూచించాలన్నారు. ఆర్డీఓ, తాసిల్దార్ కార్యాలయాల్లో రికార్డు రూములు సక్రమంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలు వాటి ఎండార్స్మెంట్లు ముఖ్యమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నందువల్ల ప్రతి అర్జీని నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా నిర్ణీత వ్యవధి లోపల పరిష్కరించాలన్నారు. అర్జీలు పరిష్కారంలో తలెత్తిన లోపాలను సరిదిద్దుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులకు పెండింగ్లో ఉన్న భూసేకరణ, ఇతర పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు, అన్ని మండలాల తాసిల్దారులు, మండల స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆలూరు రూరల్, డిసెంబర్21, ప్రభాతవార్త:**
ఆలూరులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే విరూపాక్షి యువకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడమే కాకుండా నిత్యవసర సరుకులు, కరెంట్ బిల్లులు తదితర వాటి ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నరన్నారు. అయితే ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్



హామీల్లో తల్లికి వందనం, మహిళలకు నెలకు రూ.1500లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి వాటిని నెరవేర్చకపోగా వచ్చిన నెలలో నాన్నకు వందనం పేరుతో వైన్‌షాప్‌లు ఏర్పాటుకు టెండర్లు పిలిచారని అలాగే ప్రతి గ్రామంలో బెల్ట్‌షాప్‌లు వెలిశాయని దీంతో ప్రజలతో ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నరన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమ్మఒడి, రైతుభరోసా, విద్యాదీవెన లాంటి పథకాలు అమలుచేసి తల్లిదండ్రులకు, రైతులకు ఎంతో మేలు చేశారని ఆయన గుర్తు చేశారు. అమ్మకు వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే వందల కోట్లు అప్పులు తెచ్చారని ఆయన విమర్శించారు. అలాగే రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, ఆయన పాలనలో చరిత్రలో నిలిచిపోయే విధంగా అక్కాచెల్లెమ్మలకు, అవ్వతాతలకు ఎంతో మేలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఈవీఎంల ట్యాపరింగ్‌లతో కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసుకున్నారని అది కాకుండా బ్యాలెట్ పేపర్‌తో ఓటింగ్ నిర్వహించి విజయాన్ని సాధించాలని ఆయన అన్నారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ సత్తా ఏమిటో చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు, యువనేత చంద్రశేఖర్, మొలగవెల్లి రామాంజనేయులు, ఆలూరు మండల వైసీపీ కో కన్వీనర్ వీరేష్, కొట్టాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బరితెగించిన తమ్ముళ్లు.. పొలం యజమానిపై దాడి?

**నంద్యాల, డిశంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణంలో అక్రమ మొరుసు తరలింపుపై ప్రశ్నించిన పొలం యజమాని శ్రీనివాసులు పై తెలుగు తమ్ముళ్ల దాడి చేసి గాయపరచిన వైనము శనివారము చోటు చేసుకుంది. నంద్యాల పట్టణ శివారుల్లో కుందూ వెంట ఉన్న మొరుసును తెలుగు తమ్ముళ్ల నిత్యము 20ట్రాక్టర్లు జేసిపితో తోడి తరలిస్తు సొమ్ము కుంటున్నారు. దీనితో అక్కడున్న పొలం యజమాని శ్రీనివాసులు మీరు అలా తరలిస్తే మా పొలం కుందూ వల్ల కోతకు గురి అవుతుందని తరలివంచ వద్ద అడ్డ్డ వ డి న ట్లు సమాచారము దీనికి రెచ్చిన పోయిన మొరుసు అక్రమార్కులు మేము దీనిని తరలిస్తాము నీకు దిక్కు ఉన్న చోట చెప్పుకో అంటు దాడి చేసి గాయపరచినట్లు తెలుస్తోంది.



## పరీక్షల పట్ల భయం వీడి శ్రద్ధగా చదువుకోవాలి : కర్నూలు డిఇఓ

**- వెల్దుర్తిలోని బాలుర హైస్కూల్,కెజిబివి పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ...**

**వెల్దుర్తి, డిసెంబర్21,ప్రభాతవార్త :**
విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి శ్రద్ధగా చదువుకోవాలని కర్నూలు డిఇఓ శ్యాముల్‌పాల్ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో బాలుర హైస్కూల్, కెజిబివి పాఠశాలలను శనివారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలల్లో మౌలికవసతులపై వారినే అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాల్సిందేనని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. కెజిబివిలో ల్యాబ్‌కు సంబంధించిన గదులను డిఇఓ పరిశీలించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు పెంచడం, విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. బాలుర హైస్కూల్



విద్యార్థులతో డిఇఓ ప్రతిజ్ఞ చేయించారు. పదోతరగతి, ఇంటర్ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పెంచాలని డిఇఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ-2 రమేష్ హైస్కూల్ హెచ్‌ఎం రామనాయక్, కెజిబివి ప్రిన్సిపాల్ షాకీరబేగం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**- క్రిష్ణాపురం, రామళ్లకోట పాఠశాలల తనిఖీ చేసిన ఎంఇఓ ఇందిర..**
మండలంలోని క్రిష్ణాపురం హైస్కూల్, రామళ్లకోట ఎంపిపిఎస్ పాఠశాలలను శనివారం ఎంఇఓ-1 ఇందిర ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శనివారం రికార్డులు పరిశీలించి మధ్యాహ్నభోజనం వంట ఏజెన్సీ వారితో సమావేశమై మెనూ పాటించి నాణ్యతతో ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించాలన్నారు. పదోతరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆఆ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు సూచించారు.

## బయట పడుతున్న సంగమేశ్వరగర్భాలయ.. శిఖరానికి పూజలు

**కొత్తపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త :**
మండలంలోని సప్తనదులు సంగమేశ్వరంలో కృష్ణా జలాలు తగ్గుముఖంపట్టడంతో బయటపడుతున్నా సంగమేశ్వర గర్భాలయ శిఖరానికి ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైల జలాశయ నీటిమట్టం క్రమేపి తగ్గుతూ 862.90 అడుగులకు చేరింది. గర్భాలయ శిఖరభాగం రెండు అడుగుల మేర బయటపడటంతో బోటులో ఆలయ పురోహితులు అక్కడికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ముంచుకొస్తున్న.. ముప్పు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రభుత్వం ఏది వచ్చిన ఆ పార్టీకి చెందిన అనుచరులు మాత్రం కుందూను వదిలి పెట్టడం లేదు. మామూలు వర్షం వస్తేనే నంద్యాల పట్టణానికి ప్రమాదం పొంచి ఉందని గమనించలేకపోతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో కాంగ్రెస్ వైసీపీ నేతలు పక్కకు తప్పుకోగా తెలుగు తమ్ముళ్లు కేవలం మూడు నెలల నుండి తవ్వకాలు ప్రారంభించారు. చలికాలం ఆరంభం కావడంతో కుందులో నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది దీంతో తమ్ముళ్లు ఏదేచ్ఛగా తవ్వకాలు మొదలుపెట్టారు. వీరు చేస్తున్న పనికి కుందు వెడల్పు కావడమే కాకుండా కుందువెంట ఉన్న రైతుల మోటార్లు దాదాపు 60 నుండి 70 దాకా చోరీకి గురయ్యాయని రైతులు వాపోతున్నారు. వీటి విలువ ఒక్కో మోటార్ ఖరీదు 50వేల దాకా ఉంటుందని రైతులు అంటున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన రాజకుమారి చాలా చురుకుగా దూకుడుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ పాలనలో తనదైన ముద్ర వేసుకున్నారు. అందుకే కనీసం కలెక్టర్ గారు అయినా స్పందించి కుందువెంట మొరసు తవ్వకాలను ఆపాలని పివి నగర వాసులు రైతులు కోరుతున్నారు

## గాజులదిన్నె ప్రాజెక్టు చైర్మన్‌గా కె.యి మల్లికార్జున గౌడ్

**- కోట్ల సర్కిల్‌లో టీడీపీ సంబరాలు**



**కోడుమూరు,డిసెంబర్ 21, ప్రభాతవార్త :** గాజులదిన్నె ప్రాజెక్టు సబ్‌డివిజన్ (దామోదరం సంజీవయ్య సాగర్ ) చైర్మన్‌గా కె.యి మల్లికార్జున గౌడ్ ఎంపికయ్యారు. శనివారం జరిగిన ప్రాజెక్టు స్థాయి ఎన్నికల ప్రక్రియలో జరిగిన ఎన్నికల్లో కోడుమూరు మాజీ టీడీపీ కన్వీనర్ కె.యి మల్లికార్జున గౌడ్ ఎంపిక కావడంతో స్థానిక టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు వెల్లువిరిసాయి. అలాగే వైఎస్ చైర్మన్‌గా మన్నెగుంట మద్దన్నలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రాజెక్టు స్థాయిలో చైర్మన్ పదవి కోడుమూరుకు దక్కడంతో స్థానిక టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర టీడీపీ శ్రేణులు బాణ సంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇ.రవీంద్రకుమార్, బలరాముడు, ఎల్లప్పనాయుడు, ఉచ్చురప్ప, శ్రీనివాస రెడ్డి, గౌండ రాముడు, బోసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**గడివేముల, డిశంబర్21, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన గడివేములలోని పొదుపు లక్ష్మి కార్యాలయంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, గౌరవాధ్యక్షురాలు ఎస్ఎంటీ బత్తుల సుభద్రరెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకోడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిఒక్కరూ క్రిస్మస్ విశిష్టత గురించి తెలుసుకోవాలన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

## ఎస్ జి ఎఫ్ అండర్ 19 క్రికెట్ టీం మచిలీపట్నం ప్రయాణం



**కర్నూల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త**

ఈరోజు కర్నూల్ కర్నూల్ డి ఎస్ ఎస్ స్టేడియం నుండి అండర్ 19 క్రికెట్ టీం మచిలీపట్నం ప్రయాణమై పోయింది అనగా 22 నుంచి 24వ తేదీ వరకు మచిలీపట్నంలో జరుగుతున్న జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 క్రికెట్ పోటీల్లో పాలు కొంటారని ఎస్ జి ఎఫ్ కార్యదర్శి హర్షవర్ధన్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఆటను కనపరిచి కర్నూల్ కు మంచి పేరు తేవాలని క్రీడాకారులను అభినందన తెలియజేశారు వీరితోపాటు కృష్ణ కోచ్ మరియు కర్నూల్ ఎస్ ఎఫ్ టీం పాల్గొనడం జరిగింది

## కేంద్ర హోం మంత్రిని పదవి నుంచి తొలగించాలి

**- నిరసన తెలియజేసిన ప్రజా సంఘాల నాయకులు**



**ఆదోనిలీగల్, డిశంబర్21, ప్రభాతవార్త;** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షాను పదవి నుంచి తొలగించాలని మాల మహాసభ కర్నూలు జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, బొబ్బిలి, ఎంఐఎం ఆదోని ఇన్‌చార్జి జునైద్ అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని కేంద్రమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా భీమాస్ సర్కిల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రిపై చర్యలు తీసుకోవాలన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై విష గక్కుతూ అవమానించడం అత్యంత దారుణమన్నారు. ఒక ఉన్నతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉంటూ అంబేద్కర్‌ను విమర్శించడం తగదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు రమేష్, కల్లుబావి రవి, ఎంఐఎం ఆదోని ఇన్‌చార్జి జునైద్, సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ నరసన్న, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ సంబరాలు



**ఆలూరు రూరల్, డిసెంబర్21, ప్రభాతవార్త:**

ఆలూరు పట్టణంలోని సెయింట్ జోసఫ్ స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆట, పాటలతో అలరిస్తూ ఏసుక్రీస్తు జననం పై ప్రదర్శించిన తీరు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఎంతగానో ఆకర్షించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మన సాంస్కృతిక, సంప్రదాయాలను, పండుగలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలన్నారు. అలాగే విద్యార్థులు పండుగల యొక్క ప్రాముఖ్యతను, విశిష్ఠతలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ విద్యార్థులచే కేకకట్ చేసి ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రామళ్లకోటలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**వెల్దుర్తి, డిసెంబర్21, ప్రభాతవార్త**

మండలంలోని రామళ్లకోటలో శనివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన మిట్టమీది హాఫీజ్ ఖాసింబాష, దుగ్గి శరవయ్య, ఏపూరి రమణల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదానశిబిరాన్ని గ్రామపెద్దలు మాధవస్వామి ప్రారంభించారు. చాలా మంది యువకులు రక్తదానం చేసి తమ రక్తాన్ని కేర్ బ్లడ్‌బ్యాంక్ వారికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేర్ బ్లడ్‌బ్యాంక్ డాక్టర్ అల్తాఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో రైతులకు సత్వర పరిష్కారం



**క్రిష్ణగిరి, డిసెంబర్21, ప్రభాతవార్త**

రెవెన్యూసదస్సులతో రైతులకు సత్వర పరిష్కారం దొరుకుందని తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల పరిదిలోని తొగర్చెడు గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. పొలాల సమస్యలున్న వారు మాదృష్టికి తీసుకొని వస్తే అన్ని సక్రమంగాఉంటే తక్షణ ం పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఈ మధ్య కాలంలో ఎవరైన మరణించి ఉంటే వారి వారసుల అయిన వారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అంతే కాకుండ పొలం తగదా ఉన్న సమస్య విన్నవిస్తే వారికి పరిష్కరిస్తామన్నారు. ఈ సదస్సులను రైతులు ఉపయోగిం చుకోవాలన్నారు. గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం 15 మంది రైతులు అర్జీలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అదికారి, వి.ఆర్.ఓ నారయణ, రెవెనూసిబ్బంది పాల్గొన్నారు.

## బనగానపల్లె మోడల్ స్కూల్‌లో టొబాకో అవగాహన సదస్సు

**బనగానపల్లెరూరల్, డిసెంబర్21, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణ శివార్లలో గల రవ్వలకొండ పై ఉన్న ఏపీ మోడల్ స్కూల్ నందు పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.రామలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు టొబాకో పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి, ఎస్ఐ దుగ్గిరెడ్డిలు పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ మంజునాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి వ్యసనాలకు బానిసలు కాకూడదని అలా అయితే వాళ్ల జీవితంలో అనేక ఇబ్బందులకు గురవుతారని ఆయన తెలిపారు. అలా కాకుండా మంచిగా ఉన్నత చదువులను చదివుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం ఎస్ఐ దుగ్గిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో వచ్చే ఎన్నో అవకాశాల గురించి చెప్పి వారు ఉన్నత స్థాయికి చేరుకోవాలని తగు దిశానిర్దేశం చేశారు. తదనంతరం స్కూల్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడపకుండా వారిలో జాగ్రత్తలో ఉండాలని సూచించారు. అలాగే ప్రిన్సిపాల్ రామలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు సీఐ మరియు ఎస్ఐ ఇచ్చిన సూచనలు, సలహాలు పాటించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం సీఐ మంజునాథరెడ్డి, ఎస్ఐ దుగ్గిరెడ్డిలను పాఠశాల ప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయ బృందం సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు హత్తిబెళగల్ విద్యార్థులు



**ఆలూరు రూరల్, డిసెంబర్21, ప్రభాతవార్త:**

ఆలూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల-2లో జరిగిన జిల్లాస్థాయి సూపర్ సెవెన్ క్రికెట్ సెలక్షన్స్‌లో మండలంలోని హత్తిబెళగల్ జెడ్పీ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం శివప్రసాద్ మాట్లాడుతూ లెఫ్ట్‌హ్యాండ్ బౌలర్‌గా కె.రియాజ్, ఫాస్ట్ బౌలర్‌గా ఎస్.నజీర్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈనెల కడప జిల్లాలో జరిగే రా ష్ట్రస్థాయి సూపర్ సెవెన్ క్రికెట్ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారని ఆయన తెలియజేశారు. ఈ మేరకు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం బసవరాజు, ఖాసీం, వలి, నరహరి, శంకయ్య, పీఈటీ చిన్నబాబు, విద్యార్థులు అభినందించారు.

## వైసిపి అధినేత జన్మదినం

**: పలు సేవా కార్యక్రమాలలో కాటసాని**



**కర్నూలు అర్బన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రివర్యులు వైసిపి పార్టీ వ్యవస్థాపకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కార్పొరేటర్లు, మండల నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మరియు వైయస్సార్సీపి అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కాటసాని రాంభూపాల్ రెడ్డి డాన్ బాస్కో స్కూల్లో పిల్లలకు అన్నదానం మరియు శానిటైజర్ వర్కర్లకు దుస్తులు పంపిణీ కార్యక్రమం కర్నూలులో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## పర్ల గ్రామ సచివాలయం సందర్శించిన డి ఎల్ డి ఓ

**కర్నూల్ అర్బన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త:**



పర్ల గ్రామ సచివాలయంను డి ఎల్ డి ఓ రమణారెడ్డి, ఎంపీడీవో నాగశేషాచల రెడ్డి సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న సిటిజన్ మిస్సింగ్ డేటా , ఎం ఎస్ ఎం ఈ, అటెండెన్స్, ఐ హెచ్ హెచ్ ఎల్, హౌసింగ్, పి ఆర్ వన్ ఏపీపీ, మరియు ఆధార్ సెంటర్ మరియు అంగన్వాడీ సెంటర్ లను సందర్శించి పలు సూచనలు ఇచ్చారు, మొదలయిన వాటి పైన సచివాలయం స్టాఫ్ తో రివ్యూ చేయడం జరిగినది. అంతే కాకుండా సచివాలయం కొచ్చే పనులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన డి ఎల్ డి ఓ రమణారెడ్డి ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగ శేషాచల రెడ్డి, ఈ ఓ (పి ఆర్ అండ్ ఆర్ డి) మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయని టిడిపి..

**మిడుతూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని మండల వైకాపా కన్వీనర్ తువ్వ లోకేశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మిడుతూరులో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జయంతి సందర్భంగా నాయకులు ,కార్యకర్తలు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం వైయస్ జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని అమలు పరచడం లేదన్నారు. దీంతో పథకాలు అందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పథకాలు సక్రమంగా అమలుపరచాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తువ్వ చిన్న మల్లారెడ్డి, వైకాపా నాయకులు బన్నూరు నాగిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నూలు ఖజానా శాఖలో క్యాండిడేటింగ్ సర్వీస్

**: డిడి రామచంద్ర రావు ఆధ్వర్యంలో**

**కర్నూల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త :** ఈరోజు కలెక్టర్ ఆఫీసు, కర్నూల్ లోని జిల్లా ఖజానా కార్యాలయంలో సెమిక్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగినవి. ఇందులో పాస్టర్.రెవ. విక్టర్ ఇమనుయేలు వాక్య సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో రెవరెండ్ విక్టరీ మానెల్ గారు మాట్లాడుతూ దేవుడు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టినాడు అని సందేశాన్ని అందించారు ట్రెజరీ ఉద్యోగులు శాంతి కలగాలని ప్రార్థన ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిడి రామచంద్ర రావు, ఎస్టీఓలు సునీల్ కుమార్, కరుణకర్, అరవింద్ మరియు ఆఫిస్ స్టాఫ్ పాల్గొన్నరు. క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న పాస్టర్ విక్టర్ ఇమ్మనుయేల్ మరియు డిడి రామచంద్ర రావు. పాల్గొన్న సిబ్బంది

## సంక్షేమ ఫలాలు అందించిన జననేత జగన్

**చాగలమర్రి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించిన జననేత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనారీట సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ మండల అధ్యక్షులు వీరభద్రుడులు పేర్కొన్నారు. శనివారం స్థానిక శెట్టివీడు బస్టాండ్ సమీపంలో ఉన్న ఎంపీపీ నివాసంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 52వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయి కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వీరభద్రుడు, బాబులాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుగులేని నాయకునిగా ఎదిగిన జగన్‌మోహన్‌రెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి మాదిరిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేవిధంగా ప్రతిగడపకు సంక్షేమ ఫలాలు అందించారన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తు ప్రజల తరుపున ప్రజాపోరాటానికి సిద్దమవుతున్నారని ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆయన ముందుంటారన్నారు. ఓటమి సహజమని ఆదిచూసి భయపడాల్సిన పనిలేదని వైఎస్సార్‌సీపీ పార్టీ బలోపేతానికి మరింత కృషిచేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేదింపులు ఎక్కువయ్యాయని తెలిపారు. కేవలం కక్షసాధింపు దోరణిలో చంద్రబాబు ప్రభుత్వం నడుస్తుందన్నారు. గతంలో తాము కూడ ఇలా అనుకుంటే ఎన్నోకక్షసాధింపుచర్యలు చేపట్టేవారమన్నారు. కానీ జగన్‌కు ప్రజాసంక్షేమ పాలన ముఖ్యమని ఆ దిశగా పనిచేశారన్నారు. కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకొని మంచి ప్రభుత్వంగా గుర్తింపు తెచ్చుకుంటే తాము సంతోషిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమం గాలికివదిలేసి రైతులను నట్టేట ముంచిందన్నారు. రైతులు నష్టపోతున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, చక్రంబీడి అధినేత ప్రముఖ రియల్ ఏస్టేట్‌వ్యాపారి ముల్లా షబ్బీర్ అహమ్మద్, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫీ, సర్పంచులు బాలీశ్వర్‌రెడ్డి, గోవిందయ్య, వైసీపీ మండల యువత అధ్యక్షుడు వార్డు మెంబర్ పెయింటర్ షరీఫ్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ, రమేష్‌రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శాతనకోట గ్రామంలో పంట కోత ప్రయోగం

**నందికొట్కూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో వరి రకం బిపిటీ 5204 రకంలో పంట కూత ప్రయోగం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.వి.మురళీకృష్ణ, సహాయ వ్యవసాయ సంచాలకులు విజయశేఖర్ పరిశీలించారు. ఈ పంట కోత ప్రయోగంలో 5-5 చదరపు మీటర్ల ఏరియాలో 21.77 కేజీలు వెయిట్ రావడం జరిగిందన్నారు. దీని ఆధారంగా ఎకరాకు 35.24 క్వింటాళ్ళ వరి దిగుబడి వచ్చిందని నిర్ధారించారు. అనంతరం గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో వరి పంటను సంధర్శించారు. ఈ కార్యక్రమంలో క్రాప్ ఇన్సూరెన్స్ ఏజెంట్ అజ్మతుల్లా, మండల వ్యవశాయశాఖ అధికారి పి.షేక్‌షావలి, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పుల్లారెడ్డి స్కూలులో రామానుజన్ జయంతి వేడుకలు

**అకాడమిక్ డైరెక్టర్ సాయి ప్రణీత్**



**ఆత్మకూరు, డిసెంబర్21, ప్రభాతవార్త:**

శ్రీనివాస రామానుజన్ జయంతి గణిత దినోత్సవం జరుపుకోవడం చాల సంతోషకరంగా ఉందని పుల్లారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆకాడమిక్ డైరెక్టర్ సాయి ప్రణీత్ అన్నారు. శనివారం పట్టణంలోని పుల్లారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ముందస్తుగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను హెచ్ఎం చాంద్‌బాషా అధ్యక్షతన రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామానుజన్ పది సంవత్సరాల వయసులోనే గణిత ప్రతిభ ఉపాధ్యాయులనే కాక ఆ ప్రాంతం మేదావులను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఆయన చదివే హైస్కూలో 30మందికి పైగా ఉపాధ్యాయులు ఉండేవారని అన్ని తరగతులకు సెక్షన్లకు చాలా తరగతి గదులు ఉండేవని, వారందరికి టైం టేబుల్ సరి చేసేవారని గుర్తు చేశారు. 1903లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యారన్నారు. భారత ప్రభుత్వం 2012 సంవత్సరాన్ని గణిత సంవత్సరంగా నిర్ణయించిందన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సి.య్యం. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నందికొట్కూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త: వైఎస్సార్‌సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా దివంగత నేత వై.యస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి భారీ కేక్ కట్‌చేశారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లు, ఆనాధాశ్రయంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా జడ్పీటిసి పోచా జగదీశ్వర్‌రెడ్డి, శాతనకోట సర్పంచ్ జనార్ధన్‌గౌడ్, ప్రచార విభాగం అధ్యక్షుడు కోకిల రమణారెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సురేష్‌యాదవ్, చింతా విజ్జి, గోవిందురెడ్డి, ఉపేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

– చెదరని అభిమానం .. కదిలొచ్చిన వైసీపీ శ్రేణులు

**కోడుమూరు,డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 53వ జన్మదిన వేడుకలు కోడుమూరులో శనివారం ఘనంగా జరిగాయి. మండల వైసీపీ కన్వీనర్ బి. రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వైసీపీ శ్రేణులు భారీగా తరలొచ్చారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి,గూడూరు మండల అధ్యక్షులు సునీతారెడ్డిలు హజరయ్యారు. అనంతరం వైసీపీ శ్రేణులు జగనన్న జన్మదిన కేకును కట్ చేశారు. కట్ చేసిన కేకును శ్రేణులు పార్టీ కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి వచ్చిన వైసీపీ శ్రేణులంతా జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ వేడుకలకు గ్రామ



గ్రామాల నుంచి వైసీపీ నాయకులు,కార్యకర్తలు తరలిరావడంతో కోడుమూరులో వైసీపీ గాలి ఇంకా చెక్కుచెదరలేదనాడికి ఈ వేడుకలే నిదర్శనం అని చెప్పాలి. జగనన్నపై ఉన్న అభిమానం .. చెక్కుచెదరని ఆత్మాభిమానాలతో వేడుకలు కోలాహలంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, బొజ్జిరెడ్డి,ఉపసర్పంచ్ మాదులు, బొరెల్లి సోమన్న, లక్ష్మీప్రసాద్,రాఘవేంద్ర, హనుమంతు, లింగమయ్య, రవిశంకర్, జగదీష్, పుల్లయ్య, సుబ్బరావు, లింగమూర్తి, వీరా,రమేష్, విష్ణుదాస్,కట్టెలశ్రీను,గోపి,ఆకుల రాము, గోపాల్, మాదా, నారాయణ,వెంకటేష్,వంశీ,డి.జె రాజు, ప్రసాదరెడ్డి, సురేష్, రామానాయుడు, శివరాముడు, రాజారమేష్, పులకుర్తి వెంకటేష్, ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు మృతి - బిసి నాయకుల సంతాపం



**చాగలమర్రి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు కసినేని ఓబులేసు తండ్రి ప్రకాశం అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా బిసి సెల్ స్పోక్‌పర్సన్ చల్లా నాగరాజుయాదవ్, మండల బిసి సంఘం అధ్యక్షులు టైలర్ బాష, దస్తగిరి, గుత్తి నరసింహులు, నాగేంద్రయాదవ్, కసినేని ప్రకాశం మృతదేహానికి పూలామలలు వేసి నివాళ్ల అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా చల్లా నాగరాజు మాట్లాడుతూ కసినెని ఓబులేసి టిడిపి విజయం కోసం ఎంతో కృషిచేశారన్నారు. ఓబులేసి తండ్రి ప్రకాశం మరణం తీర్చలేని లోటని వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**మంత్రాలయం,డిసెంబర్ 21,ప్రభాతవార్త:** మంత్రాలయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఎంఎల్‌ఏ స్వగ్రామమైన రాంపురంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి ముందుగా కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. జగన్‌మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎంఎల్‌ఏ ఆకాక్షించారు.

## రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**పగిడ్యాల, డిశంబరు 21,ప్రభాతవార్త :** రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా వ్యవసాయసిబ్బంది రైతులకు తెలియజేయాలనీ జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శనివారం మండల వ్యవసాయ అధికారి జ్యోతికుమార్ అధ్యక్షతన సహాయ సంచాలకుల పర్యవేక్షణలో జిల్లా వ్యవసాయఅధికారి మురళీకృష్ణ గ్రామ వ్యవసాయ సహాయకులకు రబీసీజన్‌కు సంబంధించిన పంటనమోదు, ఇతర వ్యవసాయ అనుబంధ పథకాలకు సంబంధించిన అంశముపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ రబిలో పంటసాగుచేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ప్రభుత్వం ఈనెల ఆఖరు వరకు గడువు పొడగించిందనీ వ్యవసాయ సిబ్బంది రైతులకు తెలియజేయాలనీ అన్నారు. అకాల వర్షాలు పంటనష్టం జరిగిందన సమయంలో భీమా అందుతుందన్నారు. రైతులకు అనుసంధానంగా వ్యవహరిస్తూ సమాచారం చేరవేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సి.విజయశేఖర్, మండల వ్యవసాయ అధికారి విపి.జ్యోతికుమార్ పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులతో భూసమస్యలు పరిష్కారం

:-డిప్యూటీ తహశిల్దార్ గురురాజారావు



**ఖగ్గల్లు(మంత్రాలయం),డిసెంబర్ 21,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న రెవినూ య సదసు స్లతో రైతులు ఎదుర్కొంటున్నభూసమస్యలను పరిష్కరిస్తామని కావున రైతులందరూ ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని డిపూ టీఈ తహశిల్దార్ గురురాజారావు అన్నారు.శనివారం మండల పరిధిలోని ఖగ్గల్లు గ్రామంలో రెవిన్యూ సదసు స్ల నిర్వహించారు.రైతుల వద్దనుండి భూముల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు.త్వరలోనే రైతులు ఎదుర్కొంటున్న భూముల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి,విఆర్ఓ పుష్పలత,దేవాదాయశాఖ అధికారి సుబ్బయ్య,గ్రామ సర్వేయర్ ధరణి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎరువల షాపును తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ



**పగిడ్యాల, డిశంబరు 21,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాలలోని మల్లికార్జున ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ షాపును జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఎంఆర్‌పి ధరలకే మందులు విక్రయించాలనీ చేనిచో కఠిన చర్యలు తీసుకుంటామనీ జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సి.విజయశేఖర్, మండల వ్యవసాయ అధికారి పివి.జ్యోతికుమార్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై విచారణ అధికారిణి నియమించాలి

**మంత్రాలయం,డిసెంబర్ 21,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేక అధికారిణి నియమించి విచారణ చేయాలని ఫోరంఫర్ ఆర్‌టిఐ జిల్లా లీగల్‌సెల్ అడ్వైజర్ విజయ్‌కుమార్ అన్నారు.ఈ మేరకు శనివారం ఈఓఆర్‌డి ప్రభావతికి వినతిపత్రంఅందజేశారు.ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 2019 నుండి నేటివరకు 15వ ఆర్థికసంఘం నిధులు,జనరల్ నిధుల ద్వారా జరిగిన పనులన్ని తనిఖీ చేయుటకు తేదీ,సమయం కేటాయించాలని కోరారు.గతంలో ఆర్‌టిఐ ద్వారా సమాచారం కోరితే పంచాయతీ కార్యదర్శి మహేష్ మాత్రం తప్పులతడకగా సమాచారం ఇచ్చారన్నారు.కావున గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తించేందుకు ప్రత్యేక అధికారిణి నియమించాలన్నారు.ప్రతిపనిలో పారదర్శకత ఉండాలనే ఉద్దేశంతోనే ఫోరంఫర్ ఆర్‌టిఐ పనిచేస్తుందన్నారు.

## మిరప రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**మంత్రాలయం,డిసెంబర్ 21,ప్రభాతవార్త:** ప్రస్తుతం మిరప పంట సాగుచేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు భాస్కర్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మిరపపంట సాగుచేసిన రైతుల పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరప రైతులను ఆదుకోవాలని కోరుతూ రేపు అనగా సోమవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో మిరపరైతుల జిల్లా సదస్సు ఏర్పాటు చేశామన్నారు.కావున మంత్రాలయం నియోజ కవర్గంలోని కౌతాళం,కోసిగి,పెద్దకడబూరు,మంత్రాలయం నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో రైతులు హాజరు కావాలన్నారు.ఈకార్యక్రమంలో రైతుసంఘం నాయకులు పంపన్నగౌడ్, చంద్రన్న,అంజినయ్య, ఇస్మాయిల్,రవి,లక్ష్మణ్ణ నాయక్,గోపాల్,వెంకటేష్,వీరేష్,ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్ పుట్టిన రోజు వేడుకలు



**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం 40వ వార్డు కార్పొరేటర్ విక్రమ్ సింహారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టగా కర్నూలు వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్‌రెడ్డి కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జీ ఆదిమూలపు సతీష్, కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, నగర మేయర్ బి వై రామయ్య, వైసీపీ మహిళా నాయకురాలు ఎస్‌వి విజయ మనోహరి, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్‌చేశారు. పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. భగవంతుడి దయ ప్రజల ఆశీస్సులతో ఆయన ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## గూడూరులో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

**గూడూరు,డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గూడూరులో శనివారం వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక వైఎస్ఆర్ విగ్రహం దగ్గర జరిగిన ఈ వేడుకలకు వైసీపీ పార్టీ శ్రేణులు భారీగా తరలొచ్చారు. ముందుగా వైఎస్ విగ్రహంకు శ్రేణులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం గూడూరు నగర్ పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ అస్లాంలు జగనన్న జన్మదిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా కట్ చేసిన కేకును పార్టీ కార్యకర్తలకు పంచి పెట్టారు. కౌన్సిలర్లు ఖలీల్ భాష,డ్రైవర్ మద్దిలేటి,నందకిశోర్,టీచర్ కిశోర్,కో ఆప్సన్ మెంబర్ మదార్ సాహెబ్,వైకాపా నాయకులు పత్తిరంగడు,నాగలాపురం నరసింహారెడ్డి,సత్యాలు,దౌల,కొండిగేరి గిడ్డయ్య,బొజుగు ప్రభాకర్,దండు శ్రీను,బండి రాజు,జులపాల శ్రీకాంత్,ముజీబు భాష,చికెన్ వలి,మనోహర్,బండల ఇబ్రహీం,బోరింగ్ తిమ్మప్ప,కురువ శ్రీరాములు,ఫైగేరి,మాధవరావు,పాముల శివ,ఖాదర్ భాష,తుపాన్ భాష,నాసిర్ భాష,బోజుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శి డ్యూటికి రావడం లేదు

**ప్యాపిలి డిసెంబరు21(ప్రభాతవార్త):** పంచాయితీ కార్యదర్శి సక్రమంగా విధులకు రావడం లేదని, ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళ్ళుతున్నారో తమకు తెలియడం లేదని పిఆర్.పల్లి గ్రామ ప్రజలు శనివారం ఆర్డీవో నరసింహులుకు పిర్యాదు చేశారు. గ్రామంలో డ్రైనేజీలు లేక రోడ్లపై మురికినీరు ప్రవహిస్తూ మురికికూపంగా మారి అపరిశుభ్రత వాతావరణ నెలకొందని గ్రామస్తులు అధికారులకు చేసిన పిర్యాదుల పరిశీలన కోసం ఆర్డీవో శనివారం గ్రామంలో పర్యటించి గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిశీలించడం కోసంగా గ్రామంలో పర్యటించామని తెలిపారు. గ్రామంలో డ్రైనేజిలు లేక పోవడం వల్ల రోడ్లపై మురికినీరు ప్రవహించి పరిసరాలు దుర్గంధంగా మారుతున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామంలో డ్రైనేజి కాలువలను నిర్మించి మురికినీరు రోడ్లపైకి రాకుండ చర్యలు తీసుకుంటామని, అదే విధంగా గ్రామంలో నెలకొన న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పంచాయితీ కార్యదర్శిపై వచ్చిన పిర్యాదులపై విచారించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటి కప్పుడు అధికారులు పరిష్కరించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్డీవో వెంట ఎమ్పీడివో శ్రీనివాసరావు, ఈవోఆర్డీ బాలక్రిష్ణుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ఆత్మకూరు,డిసెంబర్21,ప్రభాతవార్త:** ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని బైర్లూటి వైద్యాధికారి పవన్‌కుమార్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని రుద్రకోడూరు చెంచు గూడెం నందు సంచార చికిత్స కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛమైన మంచినీరు తాగాలని సూచించారు. ఏదైన ఆనారోగ్యం సంభవించిన్నపుడు తప్పని సరిగా వైద్యాధికారిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పవన్‌కుమార్, ఆరోగ్య కార్యకర్తలు బాస్కర్, శారదమ్మ, డేటాఎంట్రి ఆపరేటర్ రవి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా వ్యాఖ్యాలను వ్యతిరేకించండి



**ఆత్మకూరు,డిసెంబర్21,ప్రభాతవార్త:** భాతర రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యాలు చేసి భారత రాజ్యాంగాన్ని అవమానపరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను పార్లమెంట్ నుంచి తొలగించాలని ప్రముఖ వైద్యులు బిసి సంఘం సీనియర్ నాయకులు నాగన్న, ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టెబుల్ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యాలను ఖండిస్తూ ఈనెల 23న సోమవారం ఆత్మకూరు పట్టణంలో అన్ని సంఘాల ఆధ్వర్యంలో 3వేల మందితో భారీ ర్యాలీ, నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు, ఎమార్పీఎస్ నాయకులు మల్లె ఎలిషా, శీలం శేష, మురహరి మల్లయ్య, కేశాలు, రమేష్‌కుమార్, పుల్లయ్య, వెలుగోడు సర్పంచ్ జయపాల్, సిపిఎం నాయకులు ఏసురత్నం, రణదీర్, నరసింహనాయక్, రామ్‌నాయక్, బాస్కర్, పాములపాడు మాలమహానాడు నాయకులు అబ్రహం, అంకన్న, కొత్తపల్లి సురేష్, బిసి సంఘం నాయకులు జయకృష్ణ, గౌడు, మార్కెట్‌యార్డు చైర్మన్ బాలస్వామి, మైనార్టీ నాయకులు బాష, రాంబాలాజి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌కో సిమెంట్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం

**కొలిమిగుండ్ల, డిసెంబర్21, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామంలో శనివారం రామ్‌కో సిమెంట్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గొర్రెల్లో జబ్బవాపు, చిటుకు వ్యాధులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. గెదేల్లో గర్భకోశ, పొదుగు వ్యాధులకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. ఎముకల పొడి, ఖనిజ లవణ, లివర్ టానిక్‌లు పంపిణీ చేశారు. మొత్తంగా ఈ శిబిరంలో 20 గెదేలు, 55 గొర్రెలు, 70 మేకలకు చికిత్స చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామ్‌కో హెడ్ రెడ్డి నాగరాజు, అడ్మిన్ హెడ్ రామరాజు, సీనియర్ జీఎం రవికుమార్, సీఎస్ఆర్ మేనేజర్ అఖిల్, కొలిమిగుండ్ల ఈవోఆర్డీ శివ, పశుసంవర్ధకశాఖ ఏడీ మోహన్‌రావు, డాక్టర్ రమేష్‌బాబు, ఏహెచ్‌వోలు రసజ్ఞ, సమీరా, వసీం, అక్రమ్, లక్ష్మిదేవిలు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**కొలిమిగుండ్ల, డిసెంబర్21, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఎర్రబోతుల వైసీపీ కార్యాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోమన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ అంబటి గురివిరెడ్డిల చేతుల మీదుగా కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకుని జగన్‌మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి పేదల మన్ననలను పొందారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల వైసీపీ సీనియర్ నాయకుడు పేరం సత్యనారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, కోటపాడు ఈశ్వర్‌రెడ్డి, మొలక రాజారెడ్డి, వెంక ట్రామిరెడ్డి, వైసీపీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, వైసీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



**నంద్యాల, డిశంబరు 21,ప్రభాతవార్తప్రతినిది:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నంద్యాల నంద్యాలలోని మాజీ యంయల్ఏ శిల్పా రవి స్వగృహాము ఘనంగా నిర్వహిందు.ఇందులో బాగంగా యంయల్‌సి ఇస్సాకు బాషా మున్సుపల్ చూర్మన్ మాబున్నీసాలు బారీ కేక్‌నె కట్ చేశారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ ప్రజల అబివృద్ధి కోసం న్యాయం కోసం పోరాటాకు సిద్దంగా ఉన్నామనిఙ మోసపు వాగ్దానాలతో ప్రజలను దగా చేసిన టిడిపి ప్రభుత్వానికి బుద్ది చెప్పాలన్నారు. ఎస్సి, ఎస్టి మైనార్టిల సంక్షేమం ప్రభుత్వం మళ్లి రానుందని చెప్పారు. జననేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాజన్న రాజ్యం సువర్ణ రాజ్యం మళ్లి వస్తుందన్నారు.ప్రజల సంక్షమం అబివృద్ది కోసం పరితపిస్తూ ప్రజల పక్షాన నలిచిన జననేత మా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. వారి నామకత్వాని ముందుకు తీసుకుని పోతామన్నారు.రాష్ట్రంలో అదికారములో ఉన్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నేరవేర్చడముతో అన్ని విదాలుగా విఫలం అయిందన్నారు.ఈ కార్యక్రమంలో దేశం సుదాకరరెడ్డి శశికళారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలుపుదల చేయాలి

**అవుకు, డిసెంబర్21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగిస్తూ వాటి ద్వారా చేసే దోపిడిని ఆపాలని ఏఐటీయుసీ ఆధ్వర యంలో అవుకు సబ్‌స్టేషన్‌లో ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఈ పక్కీరయ్యకు వినతిపత్రం అందజేశారు. అవుకు మండల సీపీఐ మరియు ఏఐటీయుసీ నాయకులు నాగాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త తరహాలో ప్రజలను స్మార్ట్ మీటర్ల ద్వారా దోపిడికి గురిచేస్తున్నాయని వారన్నారు. రాష్ట్ర ప్రజల జేబులు కొల్లగొట్టేందుకే ఈ స్మార్ట్ మీటర్లు తీసుకునిరావడం జరిగిందని వారు తెలిపారు. గతంలో ఇదే తరహాలో వ్యవసాయానికి సంబంధించిన స్మార్ట్ మీటర్ల విషయంలో రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రక్రియ నిలిచిపోయిందని తెలిపారు. అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడు ఈ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు మెడలో ఉరితాళ్లుగా పరిగణించారని తెలియజేశారు. మరి ఇప్పుడు అధికారం చేపట్టాక చాపకింద నీరులా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రజల్లో వ్యతిరేకత రాకముందే ఈ స్మార్ట్ మీటర్ల ప్ర క్రియను నిలుపుదల చేయాలని అలాగే స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలను దోచుకునే దోపిడిని అరికట్టాలని సీపీఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నాగాంజనేయులు మరియు ఏఐటీయుసీ నాయకులు బండి వెంకటేశ్వర్లు, మెకానిక్ మల్లి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## పగిడ్యాలలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినవేడుకలు



**పగిడ్యాల, డిశంబరు 21,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల బస్టాండులో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినవేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగతనేత వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళఅర్పించారు. అనంతరం పగిడ్యాల జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న అధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం పురష్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్‌చేసి అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధగ్రామాలనుండి వచ్చిన వైఎస్ఆర్‌సిపి నాయకులు, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి యువసేన వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మౌంట్‌కార్మెల్ స్కూల్‌పై ఎంఈవో విచారణ..

:-బాలికను చితికి బాదిన సంఘటన, అధిక ఫీజుల వసూలపై పాఠశాలకు మెమో జారీ చేస్తాం..

:-విచారణ నివేదికను డీఈవోకు అందిస్తాం: ఎంఈవో-2 శోభారాణి..

**కోసిగి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** కోసిగిలోని మౌంట్‌కార్మెల్ ప్రైవేట్ పాఠశాలపై ఎంఈవో-2 శోభారాణి విచారణ చేపట్టారు..శనివారం స్కూల్‌కు వెళ్లి బడిలోని పిల్లలతోమాట్లాడారు..మా పాఠశాల స్టైలే వేరు..ఫీజు కోసం బాలికను చితికిబాదిన యాజమాన్యం అనే ప్రభాతవార్తలో వచ్చిన శీర్షికకు స్పందించినజిలా ్ల అధికారులు పాఠశాలపై విచారణ చేయాలని ఎంఈవోకు ఆదేశించారు..దీంతో ఎంఈవో-2 శోభారాణి పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు..బడిలో చదువుతున్న మౌనిక అనే ఆరో తరగతి బాలిక తండ్రి పందికోన నాగేశ్‌తో పాటు పాఠశాల హెచ్‌ఎంలతో విచారణ చేపటా ్టరు.. పాఠశాలలోచదువుతున్న పిల్లలతో విచారణ జరిపి ఉపాధ్యాయుల ప్రవర్తన గురించి వాకాబు చేసారు..ముఖ్యంగా ఫీజుల గురించి విచారణ చేయడంతో పాటు ఫీజులు చెల్లించని వారిని, అలాగే అదనపు రుసుములు చెల్లించని పిల్లలను వేదింపులకు గురి చేస్తున్నట్లు తెలుసుకున్నారు..ఈ విషయంపైపాఠశాల యాజమాన్యంను ప్రశి ్నంచారు..మౌంట్‌కార్మెల్ పాఠశాలపై తల్లిదండ్రులు చేస్తున్న ఆరోపణలుపై అడిగి తెలుసుకునా ్నరు..అయితేవీటన్నింటికి పాఠశాల హెచ్‌ఎం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎంఈవో ఆగ్రహం వ్యక్తం చేసారు..దీంతో పాఠశాలపై వచ్చిన ఆరోపణలన్నీకూడా సరైనవేనని తెలుస్తోందని ఎంఈవో తెలిపారు..అనంతరం తరగతి గదులలోకి వెళ్లి బాలికలను, బాలురులతో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంఈవో-2 శోభారాణి మాట్లాడుతూ పాఠశాలలో సరైన క్రమశిక్షణ లేదని, ముఖ్యంగా ఫీజులు చెల్లించని పిల్లల పట్ల అనుచితంగావ్యవహరిస్తున్నారని, ఈ పాఠశాలకు వెంటనే ఎంఈవో-1తో కలసి మెమోలను జారీ చేస్తామన్నారు.. అంతేకాక పిల్లలు ఇచ్చిన సమాచారంను,వారి తల్లిదండ్రుల ఆరోపణలను సమగ్ర విచారణలో భాగంగా నివేధికను తయారు చేసి జిల్లా అధికారులకు, డీఈవోకు అందిస్తామన్నారు..ఇకపోతే అదే పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న పులుసు సాయి సుమాంజలి అనే బాలిక ఉపాధ్యాయులపై ఎంఈవోకు ఫిర్యాదు చేసింది.. తాను పాఠశాలలో బాగా చదువుతున్నప్పటికి కొన్ని విషయాలలో తనను వేదిస్తున్నట్లు ఎంఈవోకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసారు.. దీనిపై కూడా సమగ్ర విచారణ జరుపుతామని ఎంఈవో-2 శోభారాణి తెలిపారు..

## యల్లమ్మ పూజారి పరమేశ్ గౌడ్ మృతి..



**కోసిగి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** కోసిగి రేణుక యల్లమాంబ దేవాలయ పూజారులలో ఒకరైన పూజారి పరమేశ్‌గౌడ్(58) శనివారం మృతి చెందాడు..కోసిగికి చెందిన పూజారి పరమేశ్‌గౌడ్ ఎంతో ఆరోగ్యంగా ఉండేవాడని, ప్రతి గ్రామంలోని రైతులకు సంబందించిన వ్యవసాయ బోర్లు చెడిపోతే వాటిని ఎంతో చాకచక్యంగామరమ్మత్తులు చేసి బోర్లను ఉపయోగంలోకి తీసుకొచ్చేవాడని రైతులు పూజారి పరమేశ్‌గౌడ్ సేవలను గుర్తు చేసుకునా ్నరు...ముఖ్యంగా రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండేవాడని, యల్లమ్మ జాతర సందర్భంగా వేసే అంగళ్లకు అతను ఒక్కడే విద్యుత్ సరఫరాతో పాటు అలంకరణ చేసేవాడనిపలువురు తెలిపారు..యల్లమ్మ దేవాలయానికి రావాల్సి న నిదులను వసూలు చేసేవాడని, కోసిగి గ్రామానికి శివార్లో తన పొలాల్లోనే నివాసంచేసేవాడని తెలుపుతున్నారు..ఈయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు..తనకు వచ్చిన పొలం భాగంలో వ్యవసాయం చేస్తూనేఅక్కడే పొలంలో చిన్న కుటీరం ఏర్పాటు చేసుకుని భార్య, పిల్లలతో సహజీవనం చేసేవాడని, శనివారం రాత్రి అకస్మత్తుగా తూలి కిందకు పడిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు..అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు..దీంతో కుటుంబీకుల రోధనలు మిన్నంటాయి..ఆదివారం వారి వంశాచారం ప్రకారం వారి రుద్రభూమిలోనే పాతిపెట్టారు..

## వెల్దుర్తిలో ఘనంగా మాజీ సిఎం జగనన్న పుట్టినరోజు వేడుకలు

--పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**వెల్దుర్తి,డిసెంబర్21,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని నూతన వైకాపా కార్యాలయంలో శనివారం ఏపి మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న) పుట్టినరోజు వేడుకలు పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ఆధ్వర్యంలో వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల వైకాపా నాయకులు,కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు.మాజీ సిఎం ఫోటో,పేరుతో ఉన్న పెద్దకేక్‌ను ఆమె వైకాపా నాయకులు,కార్యకర్తలు,దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి అభిమానులతో కలిసి కట్‌చేసి పంచి పెట్టారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పార్టీ నాయకులు,కార్యకర్తలతో వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాలకు చేరుకున్నారు.అక్కడ రోగులను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పరామర్శించి జగనన్న పుట్టినరోజు సందర్భంగా వారికి పండ్లు,పానీయాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద బడుగు,బలహీన వర్గాల వారికి సంక్షేమపథకాలు వారి ఇళ్ల ముంగిటకే చేర్చిన జనహృదయనేత జగనన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కుటుంబసభ్యులతో సంతోషంగా,ఆయురారోగ్యంగా ఉండాలని కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు సదా ఆ కుటుంబంపై ఉండాలని వేడుకున్నామన్నారు.జగనన్న ఆశయాలకు అనుగుణంగా ముమ్మందు ప్రజాసమస్యలపై అందరూ కలిసికట్టుగా పోరాటం చేద్దామని వైకాపా శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి,వెల్దుర్తి మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,ఎంపిపి రంగడు,సర్పంచ్ శైలజ,ఎంపిటిసి నాయకంటి చిట్టెమ్మ,నాయకులు కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి,దేవరాజ్,దేవరాజ్,బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి,రత్నాపల్లి భాస్కర్‌రెడ్డి,పేరేముల రాధాక్రిష్ణారెడ్డి,సీతారామయ్య,కమలాకర్, నాగిరెడ్డి,చక్రపాణిరెడ్డి తదితరులు పాలొ ్గన్నారు

## క్రీస్తు బోదనలతో మానవాళికి మేలు కలుగాలి

**నంద్యాల, డిశంబరు 21,ప్రభాతవార్తప్రతినిది:** క్రీస్తు బోదనలు అచరణీయముని దయామయుడు అయిన ఏసుక్రీస్తు మానవాలి కోస ం కర్తం చిందించారని టిడిపి రాష్ట్ర యువనాయుకులు యన్‌యండి ఫయాజ్ అన్నారు.శనివారము స్థానిక గాందీనగరులో ఉన్న యెసు రాజా బినిస్ట్రీన్ వ్యవస్థానపకులు స్టారు అనుహూ నిర్వహించిన సెమీ క్రిస్టమస్ వేడుకల్లో యన్‌యండి ఫయాజ్ పాల్గొన్నారు.ఈ సందర్బముగా ఏసుక్రీస్తును కీర్తిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరముయన్‌యండి ఫయాజ్ మాట్లాడుతూ శత్రువును ప్రేమించాలని వారి తప్పులనుక్షమించాలని బోదించిన ఏసుక్రీస్తు శాంతిదూత అని కొనియాడారు. అయన బోదనలు కేవలము ఏదో ఒక మతానికి మాత్రమే సంబందించినవి కావని యావత్తు మానవాళికిమేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని ప్రేమ, శాంతితో జీవిస్తూ అ ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దామనిఫయాజ్ పిలుపు నిచ్చారు. అనంతరము నిరుపసేద మహిళలకు చీరలు పంపినీ చేయడము జరిగింది.అలాగే చిన్నారులతో కలిసి సెమీక్రిస్టమస్ కేక్‌ను కట్ చేశారు.జ ఈకార్యక్రమంలో ఎస్తేరు, స్టారు ప్రతాప్, ఏర్మియా తాటికొండ బుగ్గరాముడు, దీపక్‌రెడ్డి, జయప్రకాశ్‌చ,గోపి,అలీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సంక్షేమం అందించిన ఘనత జగనన్నదే



**కొత్తపల్లి,డిసెంబర్21,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతిఇంటికి సంక్షేమాన్ని అందించిన ఘనత జగనన్నదే అని జెడ్పీటిసి సభ్యులు సోమల సుధాకర్ రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డిలు అన్నారు.వారు శనివారం మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమంలో ముందుగా డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతర కేక్ కట్ చేసి సంబరాలు చూసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి,మారుమూల ప్రాంతాలకు సైతం అందించి ప్రజాపాలనను రాష్ట్రంలో అమలు చేసిన ఎకైక వ్ యక్తి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు.కార్యక్రమంలో నందికుంట ఎంపీటీసీ బాలరాజు,మాజీ నాగంపల్లి సొసైటి చైర్మన్ జనార్ధన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా,వైసీపీ నాయకులు నారాయణ రెడ్డి,అచ్చిరెడ్డి,నాగ ఎల్లయ్య,శ్రీనివాసులు యాదవ్ ,నంద్యాల ఉస్మాన్,రహంతుల్లా, రవీంద్రారెడ్డి, వైసీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు జాతీయ గణిత దినోత్సవ వేడుకులు



**ఎమ్మిగనూరు.డిసెంబర్ 21ప్రభాతవార్త:** భాష్యంలో ముందస్తు జాతీయ గణిత దినోత ్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రిన్సిపల్ కవిత ఆధ్వర యంలో నిర్వహించారు. భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ ఆదేశాల మేరకు గణిత దినోత్సవ కార్యక్రామాని జరుపుకోన్నామని అందులో భాగంగా గణితంకు సంబధించిన కాలిబర్ టెస్టులు రామానుజన్ క్విజ్, మ్యాథ్స్ పోటిలు,ఎక్స్పో, గణితంలను రంగుల రూపంలో విద్యార్థులు పాఠశాల ఆవరణంలో వేశారు. అదేవిధంగా ప్రిన్సిపల్ కవిత మాట్లాడుతూ పరిశోధనలు చేసి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టిన రామానుజన్ జయంతి వేడుకులు చేస్తు స్మరించకోడం జరిగిందన్నారు. ప్రధానోపాద్యాయులు అనురాధ మాట్లాడుతూ గణితంలోని మేలకువలను మనకు తెలియజేశారని తెలిపారు. పాఠశాల గణిత ప్రధానోపాధ్యయులును సన్మానం చేసి ప్రతిభ కనభరించిన విద్యార్థులకు బహమతులును ప్రిన్సిపల్ చేతుల మీదుగా పంఫిణి చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే స్వరానికి.. ఎదురు ప్రశ్న..!

**: ఎటు తేల్చని అధికారులు**
**: సెల్ టవర్ పనులను అడ్డుకున్న.. కాలనీవాసులు..**



**మిడుతూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త:**
గ్రామంలో ఏదైనా ప్రభుత్వ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించగానే కింది స్థాయి వీఆర్ఓ నుండి జిల్లా స్థాయి అధికారులు వరకు గుర్తుకు వచ్చేది అలగనూరు వెంకటసుబ్బుడు అనే పేరు. ఆరోజు కార్యక్రమం ఎలా జరుగుతుందో ప్రతి ఒక్కరిలో ఒక మూలకు సంకోచం. ఎందుకంటే మంచి చెడులు పక్కనపెట్టి అధికారులను ప్రశ్నించే స్వరం, మరి ఆ స్వరానికి సెల్ టవర్ నిర్మాణం పనుల రూపంలో ఎదురు ప్రశ్న ఎదురైతే ఇంకేముంది అన్ని చిక్కుముడిలే. మండలంలోని అలగనూరు గ్రామంలో వెంకటసుబ్బుడు అనే వ్యక్తికి చెందిన ఒక స్థలంలో నూతన సెల్ టవర్ నిర్మాణం కై పనులు మొదలుపెట్టారు. అయితే నిర్మాణానికి సంబంధించిన అనుమతులు తీసుకొని ప్రయత్నం చేస్తూ టవర్ నిర్మాణం పనులు మొదలుపెట్టడం జరిగింది. దీంతో కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా స్థానికులు తహసిల్దార్ కు ఇతర అధికారులకు టవర్ నిర్మాణం వెంటనే నిలిపివేయాలని ఫిర్యాదు చేశారు. దీంతో అప్పుడు తాత్కాలికంగా టవర్ నిర్మాణం నిలిచిపోయింది. దీంతో స్థల యజమాని జాయింట్ కలెక్టర్ కు, స్థానిక పోలీస్ అధికారులకు కలిసి తన గోడు వెళ్ళబోసుకున్నాడు. అయితే అధికారులు టవర్ నిర్మాణం పనులు చేయాలా వద్దా అనే విషయంపై ఖరాఖండిగా నిర్ణయం తీసుకోలేక పోయారని తెలిసింది. సెల్ టవర్ నిర్మాణం పనులు తిరిగి మొదలయ్యాయి. ఇటీవల గ్రామాన్ని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య సందర్శించినప్పుడు కొందరు స్థానికులు సెల్ టవర్ నిర్మాణం పనులు నిలిపివేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే స్థానికుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. దీంతో మళ్లీ టవర్ పనులు నిలిచిపోయాయి. కాగా శనివారం మరోసారి సెల్ టవర్ పనులు మొదలు కావడంతో కాలనీవాసులు పనులను అడ్డుకున్నారు. గ్రామంలో నివాసాల మధ్య టవర్ నిర్మాణం వద్దని, గ్రామ పరివాహ ప్రాంతంలో ఎక్కడైనా టవర్ ను ఏర్పాటు చేసుకోవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు తెలిపారు. ఈ సమస్య స్థానికంగా పంచాయతీ అధికారి నుండి ఎంపీడీవో వరకు వెళ్ళింది. కానీ వీరిలో ఎవరు టవర్ నిర్మాణం పనులు జరగాలా వద్దా అనే విషయంపై సక్రమంగా చర్యలు తీసుకోకపోవడం వల్లే సమస్య పెద్దదైందని పలువురు అంటున్నారు. ఇలా ఉండగా సెల్ టవర్ ఏర్పాటుపై అందరికీ ఇష్టం ఉన్న స్థల యజమానిపై వ్యతిరేకతతో సమస్య పెరిగిందని పలువురు అంటున్నారు గతంలో అతను అవసరమున్న లేని సమస్యలను నెత్తిన పెట్టుకొని పలువురిని ఇబ్బంది చేయడం ఇప్పుడు నిర్మాణం పనులకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. గతంలో కూడా గ్రామంలో మరో సెల్ టవర్ నిర్మాణం పై అభ్యంతరం వ్యక్తం చేయగా తదనంతరం ఆ టవర్ నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. మరి ఇప్పుడు నెలకొన్న సెల్ టవర్ నిర్మాణం పై కూడా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. మరి భవిష్యత్తులో ఏం జరగనుందో చూద్దాం.ఫోటో రైట్ అప్....1... సెల్ టవర్ పనులను అడ్డుకుంటున్న స్థానికులు....

# అంబికా శిశు కేంద్రం సేవలు.. అభినందనీయం

**: ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ జడ్జి జస్టిస్ డాక్టర్ కె.మన్మధరావు**



**కర్నూలు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**
అంబికా శిశు కేంద్రంలో మానసిక వికలాంగులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ జడ్జి, అడ్మినిస్ట్రేటివ్ జడ్జి (కర్నూలు, నంద్యాల) జస్టిస్ డాక్టర్ కె.మన్మధరావు తెలిపారు. శనివారం స్థానిక ప్రకాష్ నగర్ లోని అంబికా శిశు కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హై కోర్టు జడ్జి జస్టిస్ డా.కె.మన్మధ రావు మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల అవసరార్థం అనేక చట్టాలు వున్నాయని వాటిని సరైన రీతిలో ఉపయోగించి సత్వర న్యాయం పొందవచ్చునని తెలిపారు. మానసిక దివ్యాంగుల సంరక్షణ కొరకు స్నేహ పూర్వక న్యాయ సేవల పథకం 2005 గురించి వివరిస్తూ, వీరందరికి ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని తెలియజేశారు. ట్రస్ట్ వారు చేసే సేవ కార్యక్రమాలను కొనియాడరు. ఈ సంస్థలో ఒక్కరు కాదు ఇంతమంది మానసిక వికలాంగులకు సేవలు అందచేస్తున్న అంబికా శిశు కేంద్రం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని ఈ సేవలు నిరంతరం ఇదే విధంగా కొనసాగించాలని కోరారు. 7వ అదనపు జిల్లా జడ్జి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి స్వార్థం లేకుండా, డబ్బు మీద ఆశ లేకుండా సేవలు అందించే సంస్థ అంబికా శిశు కేంద్రమన్నారు. మానసిక దివ్యాంగులు తయారు చేసిన బ్యాగ్‌లు, బుక్ బైండింగ్, టైలరింగ్, ప్యాకింగ్, ప్రింటింగ్ మొదలైన నైపుణ్యాలను హై కోర్టు న్యాయమూర్తులు పరిశీలిస్తూ తయారు చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో హైకోర్టు జడ్జ్ జస్టిస్ బి.వి.ఎల్.ఎన్.చక్రవర్తి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి, అదనపు జిల్లా జడ్జ్ లు జి.భూపాల్ రెడ్డి, పి.పాండురంగ రెడ్డి, వివిధ ప్రతిభావంతుల సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా, అంబికా శిశు కేంద్రం ట్రస్ట్ దిలీప్ కుమార్ హెచ్.షా, హేమచంద్ దేవ్‌చంద్ ఛారిటీస్ ట్రస్ట్, శైలజా రావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ను మళ్ళీ సీఎం గా చూడబోతున్నాం..

**: ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలనాయక్**
**: పేద విద్యార్థుల మధ్య జగన్ జన్మదిన వేడుకలు**



**నంద్యాల, డిశంబరు 21, ప్రభాతవార్తప్రతినిధి**
జమిలి ఎన్నికలు వస్తే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చూడబోతున్నామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలా నాయక్ అన్నారు. శనివారం స్థానిక నంద్యాల పరిధిలోని పరివర్తన లైఫ్ సెంటర్ నందు పేద విద్యార్థుల మధ్య మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జన్మదినం సందర్భంగా పేద విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా బాలనాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు. మన ప్రియతమ నేత రైతు బిడ్డ రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తండ్రి అడుగుజాడల్లో నడుచుకుంటూ పేద. మధ్యతరగతి. అన్ని వర్గాలకు అహర్నిశలు కృషి చేస్తూ తండ్రి అడుగుజాడల్లో నడుచుకుంటున్న ఏకైక వ్యక్తి మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నామని తెలిపారు అనంతరం పేద విద్యార్థులకు అల్పాహారాన్ని ఆయన చేతుల మీదుగా అందజేశారు

# ఘనంగా జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**- కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు**



**బనగానపల్లె, డిసెంబర్21, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 53వ జన్మదిన వేడుకలను శనివారం బనగానపల్లె పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాల మేరకు అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను సైతం మారుమూల ప్రాంతాలకు అందించి ప్రజాపాలనను రా ష్ట్రంలో అమలుచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పరితపిస్తూ ప్రజల పక్షాన నిలిచిన జననేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్తామని ఆయన తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అన్ని వాగ్ధానాలను మాట తప ్పక, మడమ తిప్పక నెరవేర్చిన నాయకుడన్నారు. వైఎస్ జగన్‌హన్‌రెడ్డి అడుగుజాడల్లో అంకితభావంతో నడుస్తామని తెలిపారు. రానున్న కాలంలో తిరిగి వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టబోతుందని, జగన్‌కు ప్రజల నీరాజనాలు పడుతునా ్నరని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లోకి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోతున్నారని జనసునామీని మరోసారి సృష్టించబోతున్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అండగా ఉంటుందని సువర్ణ రాజ ్యం జగనన్న రాజ్యం రాజన ్న రాజ్యం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకునేందుకు వైసీపీ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, న్యాయవాది అబు ్దల్ ఖైర్, జిల్లెల్ల శంకర్‌రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, అత్తార్ జాహీద్ హుస్సేన్, కోడూరు రామచంద్రారెడ్డి, కోడూరు గోపాల్‌రెడ్డి, నామాల మహేష్, బండి బ్రహ్మానందరెడ్డి, తోట బుచ్చిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, దేగల విఘ్నేశ్వరుడు, మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, సన్నల జనార్ధన్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, వీరారెడ్డి, గుడ్‌మార్నింగ్ హోటల్ అధినేత బాషా, కుమ్మరి సురేష్, కొట్టె రవిప్రకాష్, వెంకటేశ్వర్లు(దేవుడు), ఈడిగ సుబ్బయ్య గౌడ్, అల్లీ ఉసేన్, కృష్ణారెడ్డి, అమర్‌నాథరెడ్డి, అనిల్, మాబాషా, శ్రీనివాసులు, ఈశ్వర్ నాయక్, కలాం, కృష్ణ, వెంకటసుబ్బయ్య, ఖానిక్, గోవిందిన్నె వెంకటయ్య, మెటికెల నారాయణ, లింగాల పెద్ద శివారెడ్డి, గాలి హనుమంతరెడ్డి, వంగల సురేష్ కుమార్‌రెడ్డి, పెద్దఎత్తున వైసీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బసవతారకం హాస్పిటల్ బృందంతో.. మెగా మెడికల్ క్యాంప్



**నంద్యాల, డిశంబరు 20, ప్రభాతవార్తప్రతినిధి :**
సిరివెళ్ల మండలం రాజనగరం గ్రామంలో తానా అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్ ఆధ్వర్యంలో బసవతారకం హాస్పిటల్ బృందంతో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంప్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఈ క్యాన్సర్ మెడికల్ క్యాంపు ఈ ఏరియాలో మొట్టమొదటిసారిగా పెట్టడం జరిగింది ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల కోసం అని చెప్పి ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసిన తానా అధ్యక్షుడు శృంగారపు నిరంజన్ కి ధన్యవాదాలు తెలియజేశారు... నేను ఎలక్షన్లో క్యాంపెనింగ్ తిరిగేటప్పుడు ప్రతి ఒక ఇంటికి వెళ్లడం జరిగింది అక్కడ ఎవరో ఒకరు హెల్త్ ప్రాబ్లం తో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు గ్రామస్థాయిలో కూడా ఇలాంటి మంచి మెడికల్ క్యాంపు పెట్టి ప్రజల కు ఉచితంగా సేవ చేస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది...గతంలో నేను మినిస్టర్ గా ఉన్నప్పుడు మోకాళ్ళ నొప్పులకు ఫ్రీగా వైద్యం చేపించుకోవడానికి వేల మందికి లెటర్లు ఇవ్వడం జరిగింది... ఇప్పటి కాలంలో చిన్న వయసు వారికే మోకాళ్ళ నొప్పులు జబ్బులు రావడానికి కారణం ముఖ్య ఉద్దేశం మనం త్రాగే నీరు మనం తినే ఫుడ్ వాళ్ళ వస్తున్నాయి అప్పట్లో చాలా వరకు మంచి ఫుడ్ మంచి నీరు తీసుకునే వాళ్ళు కనుక ఇప్పటి ఈ ఊరిలో చాలా మంది పెద్ద వయసు వారు కనపడుతున్నారు...అందుకోసమని చంద్రబాబు నాయుడు కూడా ఆర్గానిక్ పంటలనే పండించాలని నిర్ణయం తీసుకున్నారు ఆర్గానిక్ వస్తువులతో పండించే పంటల కు సిటీలో మంచి డిమాండ్ ఉంది... బసవతారకం క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ను నేను చెక్ చేయడం జరిగింది మనకు క్యాన్సర్ ఉందా లేదా అనేది చెక్ చేసిన కొద్ది నిమిషాలలోనే తెలియజేయడం జరుగుతుంది ఒకవేళ ఏమైనా క్యాన్సర్ సూచనలు ఉంటే వెంటనే హైదరాబాద్ బసవతారకం హాస్పటల్ లో ఆరోగ్యశ్రీ కింద ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ క్యాన్సర్ స్క్రానింగ్ ముఖ్యంగా మహిళలు 30 సంవత్సరాలు దాటిన వారు చెక్ చేపించుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను మనందరి కోసం ఇక్కడ ఈ మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసారు ప్రతి ఒక్కరూ దీన్ని ఉపయోగించుకోవాలని కోరుకుంటున్న... వచ్చే తరాల వారికి ఈ క్యాన్సర్ జబ్బు లేకుండా చూసుకోవడానికి ఏమి చేయాలనేది కూడా నేను ఆలోచిస్తున్నాను కచ్చితంగా ఈ క్యాన్సర్ నిర్మూలనకు పోరాడుతానని చెప్తున్నాను.

## క్రీస్తు జయంతి ప్రపంచానికే ఆదర్శం

**- రోజీ సెల్దాన**
**- సెయింట్ జోసెఫ్ పాఠశాలలో సపోజ్ క్రిస్మస్ వేడుకలు**



**ఆదోనిలీగల్, డిశంబర్21, ప్రభాతవార్త;**
క్రీస్తు జననం ప్రపంచానికి ఆదర్శమని పట్టణంలోని మండిగిరిలో ఉన్న సెయింట్ జోసెఫ్ పాఠశాల కరస్పాండెంట్ రుజీసెల్దానా, హెచ్ఎం సిస్టర్ సుజనాలు అన్నారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో సపోజ్ క్రిస్మస్ వేడుకలు అత్యంత వైబవంగా జరిగాయి. సాధారణ మనిషిగా క్రీస్తు ప్రభువు ఈ లోకంలో జన్మించడం శుభ పరిణామమన్నారు. దైవ ప్రణాళిక ప్రకారమే క్రీస్తు మరియమ్మ గర్భంలో మానవాళి అందరికోసం జన్మించడం జరిగిందన్నారు. ఆధ్యాత్మిక జీవితం ప్రతిఒక్కరికీ అవసరమన్నారు. పాఠశాల విద్యార్థులు క్రీస్తు జననం గురించి నాటికలు, నృత్యాలు చేపట్టి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

**- మిల్టన్ హైస్కూల్‌లో సపోజ్ క్రిస్మస్ వేడుకలు**
పట్టణంలోని మిల్టన్ హైస్కూల్‌లో సపోజ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల హెచ్ఎం రమేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీస్తు ప్రభు బోధనలు, ఆయన విధి విధానాలు, ఆశయాలు మానవులమైన మనందరికీ ఆదర్శమన్నారు. పాఠశాల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. సీఎస్ఐ హోలీ ట్రినిటీ చర్చ్ ఇజ్రాయిల్ శరత్‌బాబు, పాఠశాల సీఈఓ వెంకటేష్, వైస్ ప్రిన్సిపాల్ రంగస్వామి, లావణ్య, సుశీల, జైసింహా తదితరులు పాల్గొన్నారు.




## మత్స్యశాఖ వనరులను అబివృద్ధి పరచి వినియోగాన్ని పెంచండి



**నంద్యాల, డిశంబరు 21,ప్రభాతవార్తప్రతినిది**
జిల్లాలో మత్స్యశాఖ వనరునలు అబివృద్ధి పరచి వాటి వినియోగాలను పెంచాలని జిల్లా కలెక్టరు రాజకుమారి మత్స్యశాఖ ఉప సంచాలకు రాఘవరెడ్డిని కలెక్టరు అదేశించారు.శనివారము కలెక్టరు చాంబరులోప్రదానమంత్రి మత్స్య సంపద యోజన సమీక్ష నిర్వహించారు.డిర్డిఏ పిడి శ్రీదరురెడ్డి ఇరిగేషన్ యస్ఈ సుబ్బరాయుదు లీడ డిస్ట్రిక్ మేనేజరు రవీంద్ర కుమారు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బముగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో మత్స్య శాఖ వినియోగము పెంచడముతో పాటు వనరులను అబివృద్ధి చేయలని మత్స్యశాఖ అదికారులను అదేశించారు. ప్రదానమంత్రి మత్స్యశాఖ సంపద యోజన పథకరము కింద 2020-21నుండి 2024-25 వరకు జరిగిన ప్రగతి నివేదికలను కలెక్టరు సమీక్షిస్తూ మత్స్యశాఖ వినియోగాన్ని జిల్లాలో విస్తృతంగా పెంచాలని కలెక్టరు సూచించారు.ఈ పథెకము కింద ఫిష్‌సీడ్స్ స్టాకింగ్ టూ వీలర్స్ త్రీ వీలర్స్ ఫోర్ వీలర్స్ మినీ ఫిష్ రిటైల్ అవుట్లెట్ వ్యాల్యూ అడెడ్ ప్రాజెక్టు 50లక్షల యూనిట్‌ల గురించి వివరాలు అడిగి తెలుసుకుంటూ అక్వా హబ్ ఏర్పాటుకు కూడా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. రాయలసీమ జిల్లాలో మత్స్య వినియోగాన్ని పెంచడానికి మరిన్ని చర్యలు తీసుకోవాలని అదేశించారు.స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ డాక్యుమెంట్ 2047 ప్రణాళిక ప్రకారము 15వాతమువృద్ధి సాదించాలంటే మత్స్యకారులకు అడ్వాన్సుడ్ ఫింగర్ లింగ్ చేప పిల్లలను సరఫరా చేయడానికి తగినాన్ని చేప పిల్లల పెంపక కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు అనువైన భూమిని మరియు ఔత్సాహికులను గుర్తించి ప్రోత్సహించాలని కలెక్టరు అదేశించారు. అత్యల్పంగా చేపల పెంపకము మన జిల్లాలోనే ఉందన్నారు. మత్స్యపసందప అబివృద్ధి చెందడానికికృషి చేయాలన్నారు.

## పాత కక్షలతో హత్యాయత్నం

**నంద్యాల, డిశంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల ఒకటవ వార్డులో పాత కక్షలు మనసులో పెట్టుకుని మద్య సేవించి మాజీ కౌన్సిలరు సాయిబాబా కుమారులు దుర్గన్న అనే వ్యక్తిపై హత్యాయత్నముచేశారని తెలుస్తోంది.వివరాలోకి వెళ్లితే నంద్యాల పట్టణంలోని హరిజన వాడలో మాజీ కౌన్సిలరు సాయి బాబా కుమారుడు పెద్ద మాతంగి శ్రీనుఏ, మరనియు పెద్దమాతంగి రవికుమారు అనే ఇద్దరు ఫుల్‌గా మద్యం సేవించి పాతకక్షలను దృష్టిలో పెట్టుకుని పనులు ముగించుకుని ఇంటి ఇ వెల్లుతున్న అదేవార్డుకు చెందిన పిచ్చికే దుర్గన్న అనే వ్యక్తిపై దారుణంగా దాడివ చేసి బీరు బాటిల్స్ పగలగొట్ట చంపడానికి ప్రయత్నించారు. వారి నుండి రక్షణ కల్పించాలని కోరుతున్నారు. సాబిబాబాకు చెందిన కుమారుల పివినగరు వెనుకాల ఉన్న పొలాలు దాదాపు 30 ఎకరాలకు పైగా యజమానులును బెదిరించి అక్రమించిసాగు చేసుకుంటున్నారనే అరోపనలు వినిపిస్తు న్నాయి. పెద్ద మాతంగి రవికుమారు శ్రీను నుండి ప్రాణహాని ఉందరని పిచ్చుక దుర్గన్న కలెక్టరుకు, యస్‌పికి వేడుకుంటున్నారు.

## అనుమతులేని పురుగుమందుల అమ్మకాలు నిలిపివేత



**వెలుగోడు,డిసెంబరు21,ప్రభాతవార్త**
వెలుగోడు పట్టణంలోని స్టార్ అగ్రో ఏజెన్సీ దుకాణంలోని అనుమతులు లేని పురుగుమందుల అమ్మకాలను నిలిపివేస్తున్నట్లు ఏఓ పవన్‌కుమారు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని దుకాణాన్ని అకస్మికంగా అయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి అనుమతులు లేని రూ. 1.6లక్షల విలువగల 46 కేజీల మందుల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు అయన తెలిపారు. జీ2,జీ3 ధృవీకరణ కలిగిన బయోమందులు మాత్రమే విక్రయించాలని దుకాణా డీలర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**బనగానపల్లెరూరల్, డిసెంబర్21, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి జిల్లా, మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు మరియు మండలస్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు. అదే విధంగా మండలస్థాయి అధికారులందరూ వారి వారి శాఖల ప్రగతి నివేదికలతో సమావేశానికి రావాలని ఆయన సూచించారు.

## గురురాజ విద్యార్థికి రాష్ట్ర ఉత్తమ ప్రతిభ అవార్డు

**- విద్యార్థికి అభినందించిన పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి**




**నంద్యాల, డిసెంబర్ 21, ప్రభాతవార్తః**
విజయవాడ నగరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ ఇంధనశాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలు నిర్వహించిచారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన లఘుచిత్ర ప్రదర్శన కాంపిటేషన్‌లో నంద్యాలకు చెందిన శ్రీగురురాజ ఇంగ్లీషుమీడియం పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి ఎస్ ఫర్హాన్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ అవార్డు సాధించారు. పాఠశాల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఇంధన సంస్థ ఆధ్వర ్యంలో నిర్వహించిన బహుమతి రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయనంద్, ఏపీ జెన్‌కో ఎండి కెవిస్ చక్రధర్, రాష్ట్ర ఉత్తమ ప్రతిభ అవార్డును అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 13 పాఠశాలలు ఎంపికయితే కర్నూలు ఉమ్మడి జిల్లాలో రాష్ట్రస్థాయిలో గురురాజ పాఠశాల ఎంపిక అవడం హర్షిస్తున ్నట్టు తెలిపారు. బాల్యదశలోనే ప్రజలకు ఇంధన పొదుపు పట్ల అవగాహన కల్పించుటకు ఇటువంటి కార్యక్రమాలు మా పాఠశాల నందు అనునిత్యం నిర ్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ అవార్డు దక్కించుకున్న విద్యార్థికి కాంపిటిషన్ నందు చక్కని శిక్షణ ఇచ్చిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయ బృందానికి డైరెక్టర్ షేక్షావలిరెడ్డి అభినందనలు తెలిపారు.

# మొక్కజొన్నలోని కత్తెర పురుగు నివారణ చర్యలు తీసుకోవాలి



**వెలుగోడు,డిసెంబరు21,ప్రభాతవార్త**
రబీలో సాగు చేసిన మొక్కజొన్న పంటకు సోకే కత్తెర పురుగు నివారణకు రైతులు తగు చర్యలు తీసుకోవాలని ఏఓ పవన్‌కుమార్ సూచించారు. శనివారం మండలంలోని వేల్పనూరు గ్రామంలోని మొక్కజొన్న సాగు చేసిన పంట పొలాలను అయన పరిశీలించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతిని, పురుగు కలిగించే నష్టాన్ని రైతులకు అవగాహన కల్పించారు. దీని నివారణ కోపం రైతులు విత్తనం వ్విన దశ నుండి పంట కోత వరకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి మొక్కజొన్న పంటను కత్తె ్ర పురుగు బారి నుండి సంరక్షించుకోవాలన్నారు. పంట నవంబరు మాసంలో విత్తుకుంటే చాలా మంచిదని అలస్యంగా విత్తుకంటే పంటపై పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందన్నారు. అలాగే కంచె పంటగా లేదా అంతరపంటగా నైపయర గడ్డిని వేసుకుంటే పురుగు ఉధృతి తగ్గ ్తుందన్నారు. విత్తనం విత్తన వారం రోజులలో ఎకరానికి 8-10 లింగాకర్షక బుట్టలు అమర్చి పురుగు ఉధృతి గమనించాలన్నారు. వేపనూనె 11500 విజయ ం) 5 మి.లీ లీటరు నీటికి చొప్పున పిచికారీ చేస్తే తొలి దశలో తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా నివారించుకోవచ్చాన్నారు. ఇలా తొలి దశ నుండి రైతులు వ్యవసాయాధికారులు, సిబ్బంది సలహాలు పాటిస్తే సకాలంలో దానికి అనుగుణంగా మందులను వాడడం వలన పురుగు నివారించుకొని అధిక దిగుబడులు చేసుకోవచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుధారణి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది మహేంద్ర, స్వర్ణలత, రైతులు పాల్గొన్నారు.